# CAREER GUIDANCE PROGRAM (VIJAYAM MEE GUPPITLO)

**Organized in Association with Sakshi Media Group & Gillette Guard on 03-05-2019**

## 3న 'విజయం మీ గుప్పిట్లో'

**హుజూరాబాద్‌టౌన్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మే 3న 'విజయం మీ గుప్పిట్లో' పేరిట కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గొడిశాల పరమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రాంగణ నియామక పరీక్షలు సైతం ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో, ప్రింట్ మీడియాలో ఉద్యోగావకాశాలు కల్పిస్తారని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించి రిసోర్స్ పర్సన్స్ విలువైన సలహాలు సూచనలు ఇస్తారని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగే కార్యక్రమంలో అన్ని కళాశాలల డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు, కెరీర్ గైడెన్స్ నిర్వాహకుడు డాక్టర్ పాలకుర్తి దినకర్ ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారనీ, పూర్తి వివరాల కోసం 9959711849, 9966002588 సెల్ నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కరీంనగర్ Sun, 28 April 2019
https://epaper.ntnews.com/c/38914413



# ఇష్టంతో చదివితే ఏదైనా సాధ్యమే..

- పట్టుదల ఉంటే లక్ష్యం చేరుకోవచ్చు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్
- సాక్షి మీడియా, జిల్లేట్ గార్డ్ ఆధ్వర్యంలో వర్క్‌షాప్


వర్క్‌షాపునుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పరమేశ్


వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులు

**హుజూరాబాద్:** ఇష్టంతో చదివితేనే ఏదైనా సాధ్యమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జి.ప్రిన్సిపాల్ పరమేశ్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సాక్షి మీడియా, జిల్లేట్ గార్డ్ సంయుక్తంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరికి ఒక లక్ష్యం ఉంటుందని, దాన్ని చేరుకునే మార్గం తెలియకనే చాలామంది నిరుత్సాహానికి గురవుతున్నారని అన్నారు. పట్టుదల, కసి ఉంటే మనం ఎంచుకున్న లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు చదువు పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగమైతేనే చేస్తామనే భావన పెట్టుకోకుండా, ఎక్కడ ఉద్యోగం వచ్చినా.. ప్రైవేటు ఉద్యోగమైనా చేయాలన్నారు. అప్పుడే అనుభవంతో పాటుగా, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగపడే విధంగా ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించిన సాక్షి మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వర్క్‌షాపులో సెల్ఫ్ స్కిల్స్ ట్రైనర్ మహ్మద్ అజీజ్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగం పొందడానికి, ఉన్నత స్థాయికి ఎదగాడానికి అవసరమైన సలహాలు, సూచనలు వివరించారు. కెరీర్ గైడ్ సెల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.దినకర్, స్టాఫ్ సెక్రెటరీ పీఎల్ఎన్ మూర్తి, అకాడమిక్ కో–ఆర్డినేటర్ ఎస్.సమ్మయ్య, సాక్షి మీడియా ఆర్సీ ఇంచార్జి అల్లి నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తెలుసుకున్న విషయాలను 'సాక్షి'తో పంచుకున్నారు.

## ఆర్డీవో కావాలని ఉంది..



సాక్షి ఆధ్వర్యంలో ఏర్పాట చేసిన 'మీలో ఉందా.. విజయం సాధించే ఆత్మ విశ్వాసం?' వర్క్‌షాపు చాలా ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం వల్ల అనేక విషయాలను తెలుసుకున్నా. నేను నా జీవితంలో ఆర్డీవో కావాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాను. ఈ క్రమంలో 'సాక్షి' అందించిన అవకాశానికి కృతజ్ఞతలు తెలుపుతున్నా.

– జి.మమత, బీఎస్సీ ఫైనలియర్

## పట్టుదల పెంచింది..



మా కాలేజీలో నిర్వహించిన ఈ వర్క్‌షాపు మూలంగా పట్టుదల పెరిగింది. ఈ వర్క్‌షాపులో స్కిల్స్‌పై అవగాహన ఏర్పడింది. మాలో భయం పోయింది. స్టేజిఫియర్ లేకుండా ఎలా ఉండలో చక్కగా వివరించారు.

– ఎం.మౌనిక, బీజెడ్‌సీ, ఫస్టియర్